క్లుప్తంగా


ఎండ్లబండ్లలో జాతరకు వెళ్తున్న భక్తులు

కొమ్మాల జాతర షురూ

- తరలివచ్చిన రాజకీయ ప్రభలు


ప్రభ బండిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి గోవిందా అంటూ భక్తుల నినాదాలు.. రాజకీయ ప్రభల హోరు మధ్య కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సోమవారం వైభవంగా ప్రారంభమైంది. హోలీ పండుగ ముగించుకొని భక్తులు రాత్రి జాతరకు భారీగా తరలివచ్చారు. రాత్రి 10 గంటలకు కొమ్మాల స్టేజీ వద్ద అల్లం బాలకిశోర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భారీ ప్రభను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడుగుర్రాల (బొమ్మ గుర్రాల) వాహనంపై ఎమ్మెల్యే జాతరలోకి ప్రవేశించారు. ఇతర పార్టీల నాయకులు బొడకుంట్ల ప్రకాశ్, డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండితో ఆయా పార్టీల నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నా.. అవేమీ పట్టించుకోకుండా ప్రభలు, డీజేలతో జాతరకు తరలివచ్చారు.

భక్తిభావంతో మెలగాలి: రేవూరి

భక్తులు రాజకీయ గొడవలకు పాల్పడకుండా భక్తి భావంతో స్వామివారిని దర్శనం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి కోరారు. జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకుడు తాడ కొండారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సిద్ధేశ్వరుడు




చెన్నారావుపేట: మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరాయలంలోని సిద్ధేశ్వరుడిని అర్చకులు బీఎం శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు సోమవారం హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

నిరాడంబరతకు నిదర్శనం 'శకుంతల'

నర్సంపేట: నిరాడంబరతకు నిదర్శనం మద్దికాయల శకుంతల అని ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో మద్దికాయల ఓంకార్ తమ్ముడి భార్య మద్దికాయల శకుంతల ఇటీవల మృతి చెందగా సోమవారం దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దికాయల అశోక్ హాజరై శకుంతల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, మద్దికాయల సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, న్యాయవాది యూసుఫ్, జన్ను మొగిలి, డాక్టర్ గటికే కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి సన్నిధిలో పర్యాటకులు



వెంకటాపురం(ఎం): హోలీ పండుగను పురస్కరించుకొని రామప్ప దేవాలయానికి పర్యాటకులు సోమవారం అధికసంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి రామప్ప రామలింగేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం నందీశ్వరుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.

సత్యనారాయణస్వామి వ్రతం

ఐనవోలు : తిరుమల తిరుపతి దేవస్థానం హిందు ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పాల్గుణమాస పౌర్ణమి హోలీని పురస్కరించుకుని మండలంలోని పున్నేలు రామాలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ధర్మప్రచార పరిషత్ మండల కన్వీనర్, పూజారి శివకుమార్ శాస్త్రి గ్రామస్తులతో కలిసి వ్రతం నిర్వహించారు. సుమారు 150 మంది మహిళలు పూజలో పాల్గొన్నట్లు నిర్వాహకుడు అమరవాది సారంగపాణి తెలిపారు.

ఉత్సాహంగా హోలీ సంబురాలు

హనుమకొండ హౌజింగ్ బోర్డు కాలనీలో చిన్నారులు, మహిళలు


నిట్‌లో హోలీ వేడుకల్లో సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థులు


సీపీ అంబర్ కిషోర్ ఝాను ఎత్తుకున్న డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు


నగర వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. చిన్నా, పెద్ద అనే బేధం లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొని సంబురాలు జరుపుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


ప్రెస్‌క్లబ్‌లో హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, జర్నలిస్టులు


కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో ఉద్యోగ సంఘాల నేతలు, టీజీఓస్ నాయకులు


వరంగల్: హోలీ సంబురాల్లో ఎన్టీఆర్ నగర్ వాసులు


రంగులు పూసుకుంటున్న మహిళలు


కలెక్టర్‌కు రంగు పూస్తున్న బాలుడు


హసన్‌పర్తి: బీజేపీ నేతలు రమేశ్, శ్రీధర్, తదితరులు


హనుమకొండలో టీపీటీఎఫ్ బాధ్యులు, ఉపాధ్యాయులు


హనుమకొండ వడ్డేపల్లిలోని అనాథాశ్రమంలో సంబురాలు జరుపుకుంటున్న సులక్ష సేవా సమితి సభ్యులు


మడికొండలో హోలీ వేడుకలు జరుపుకుంటున్న స్థానికులు


ఖిలా వరంగల్: మధ్యకోటలో హోలీ వేడుకల్లో చిన్నారులు


రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


వేడుకల్లో పాల్గొన్న మహిళలు


కాజీపేట పట్టణంలో వేడుకలు జరుపుకుంటున్న కాలనీవాసులు

వైభవంగా అయ్యప్ప పడిపూజ


అయ్యప్పస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు సుభాష్‌నగర్‌లోని నాగేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నాగమయ్య అయ్యప్ప కుటీరం ప్రతినిధి బత్తిని సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీరామ్‌శర్మ నేతృత్వంలో భారీ వేదికపై పదినెట్టాంబడిపై స్వామివారిని ప్రతిష్ఠించి అభిషేకాలు నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం నేత్రపర్వంగా అఖండ మహాపడిని ముట్టించి అయ్యప్పకు 18రకాల నైవేద్యాలు సమర్పించారు. అయ్యప్ప భక్తుడు బత్తిని సుభాష్‌గౌడ్ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, ఈఓ ఆర్.కమల, సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్, కేడల పద్మ, కార్పొరేటర్లు మరుపల్లి రవి, పోశాల పద్మ, స్వామి, బత్తిని సతీష్‌గౌడ్, కె.నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్పకు గోక్షీరాభిషేకం


కాజీపేటలో అయ్యప్పకు గోక్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం గోక్షీరాభిషేకం నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు సాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో అర్చకులు అయ్యప్పకు నిత్య పూజలతో పాటు పంచామృతాలు, గోవు పాలతో అభిషేకం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు యల్లంబట్ల క్రాంతికుమార్ శర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ, టంటం హరిస్వామి, ఆలయ ఇన్‌చార్జ్ బొక్కారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల గుంతలతో పరేషాన్


తిలక్‌రోడ్డులో పైపులైన్ కోసం తవ్విన గుంత


కాశిబుగ్గలో పైపులైన్ కోసం తవ్వి వదిలేసిన గుంత

- 'మిషన్ భగీరథ' తవ్వకాలతో రోడ్లు ఛిద్రం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- నిర్వహణ అప్పగించని భగీరథ అధికారులు
- ఉదాసీనతలో బల్దియా అధికారులు
- దృష్టి సారించని ప్రజాప్రతినిధులు

వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 80శాతం రోడ్లు మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్లు, ఇంట్రా కనెక్షనల్ కారణంగా ఛిద్రం అయ్యాయి. పైపులైన్లు వేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కాల్వలు, గుంతలు తవ్వి సరిగా పూడ్చకుండా వదిలేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరంగల్ తూర్పులోని ఏ రోడ్డు చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. నగరంలో స్మార్ట్ రోడ్లను రూ.వందల కోట్లు వెచ్చించి నిర్మించామని గత పాలకులు పగల్బాలు పలికారు. అయితే గుంతలు లేని వంద మీటర్ల రోడ్డు నగరంలో ఎక్కడా కనిపించే దాఖలాలు లేవు. తిలక్‌రోడ్డులో ఐదేళ్ల క్రితం సీసీ రోడ్డు నిర్మించారు. ఆ రోడ్డును ఇప్పటి వరకు ఐదు పర్యాయాలు పైపులైన్ల పేరిట తవ్వడం, అలాగే వదిలేయడంతో గుంతలు పడింది. ఈక్రమంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల్లో ఇంటింటికి పైపులైన్ వేసిన కాంట్రాక్టర్లు ఆయా కాలనీల్లోని రోడ్లను తవ్వి అలాగే వదిలేశారు. దీంతో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి.

నిర్వహణను అప్పగించని ఏజెన్సీ?

మిషన్ భగీరథతో పాటు కేంద్ర ప్రభుత్వం అందించిన అమృత్ పథకంలో చేపట్టిన తాగునీటి పనులు పూర్తయినప్పటికీ సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీలు నిర్వహణను బల్దియా ఇంజనీర్లకు అప్పగించలేదని తెలిసింది. భగీరథ, అమృత్‌లో చేపట్టిన పనులు ఇష్టారాజ్యంగా ఉండడం వల్ల వాల్వులు, పైపులైన్లు ఎక్కడ పెట్టారు, ఏ సైజులు పెట్టారన్న సమాచారంలో స్పష్టత లేదు. దాంతో నీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది. గతేడాది ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణం పూర్తయ్యాయని నిర్వహణను అప్పగిస్తామని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రయత్నించినప్పటికీ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు విముఖత వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఇప్పటి వరకూ నీటి సరఫరా సవ్యంగా సాగడం లేదు. పైపులైన్లలో మరమ్మతులు వస్తే పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు వచ్చి చేయాల్సిందే. దానివల్ల పనుల్లో జాప్యం కావడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలు ముదురుతున్న క్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క.. తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తే తప్ప నీటి సరఫరా గాడీలో పడే అవకాశం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

భారత్ వికాస్ పరిషత్ కమిటీ ఎన్నిక



విద్యారణ్యపురి: హనుమకొండలోని డఫోడైల్స్ హైస్కూల్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) ఓరుగల్లు శాఖ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ డి.సుధీర్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వి.గోవిందరాజులు, చంచల్ అగర్వాల్, కార్యదర్శిగా కె.సత్యనారాయణ, కోశాధికారిగా బి.వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ గుజ్జుల నర్సయ్య, ప్రొఫెసర్ సంజీవ, బాధ్యులు చంద్రదేవ్, డాక్టర్ సమ్మిరెడ్డి, బీఎస్.రెడ్డి, జనార్దన్‌రావు, పలు పాఠశాలల కరస్పాండెంట్లు రామారావు, డి.ఉమారావు, ఎం.సంపత్‌రెడ్డి, కె.కృష్ణాకర్‌రాజు, ఉపాధ్యాయులు రామానుజం, రామనాథం, మాణిక్యరావు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


విజేత జట్ల సభ్యులతో సతీష్‌బాబు, నిర్వాహకులు

హసన్‌పర్తి: క్రీడల్లో గెలుపోటములు సహజమని కిట్స్ కళాశాల అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌బాబు అన్నారు. కిట్స్ కళాశాల మైదానంలో రెండురోజుల పాటు నిర్వహించిన కిట్స్ ట్రోఫీ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర వికాసానికి క్రీడలు దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందుతాయని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్లకు ట్రోఫీ అందించారు. కార్యక్రమంలో కిట్స్ ఏఓ రమేష్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

రామభద్రస్వామి కల్యాణం

కమలాపూర్ : హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గుట్టపై రామభద్రస్వామి ఆలయంలో సోమవారం రామభద్రస్వామి-సీతాదేవి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. రామభద్రస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మర్రిపల్లిగూడెంలోని రంగనాయకుల దేవాలయం నుంచి సీతాదేవి- రామభద్రస్వామిని మర్రిపల్లి గుట్టకు తీసుకొచ్చి మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చరణల నడుమ కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు మహాఅన్నదానం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి , నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎర్రగట్టు స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- వైభవంగా వేంకటేశ్వర స్వామి శోభాయాత్ర
- మొక్కులు సమర్పించుకున్న భక్తులు


స్వామివారి శోభాయాత్రయ పాల్గొన్న ప్రజలు


భీమారం ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హసన్‌పర్తి: ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హసన్‌పర్తి - భీమారం గ్రామాలు సంయుక్తంగా ఐదురోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నాయి. ఆయా గ్రామాల నుంచి అలివేలు మంగ వేంకటేశ్వర స్వాముల ప్రతిమలను రథాలపై ప్రతిష్ఠించి గ్రామాల పురవీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం 5గంటలకు కోలాటాల మధ్య ప్రారంభమైన శోభాయాత్ర రాత్రి 9గంటలకు ఎర్రగట్టు దేవాలయానికి చేరుకుంది.

వైభవంగా శోభాయాత్ర

స్వామివారి శోభాయాత్ర సందర్భంగా భక్తులు ఎదురొచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. మేళతాళాలు, కోలాటాల మధ్య శోభాయాత్ర సాగింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, జక్కుల రజిత, అరుణకుమారి, ఆలయ ఈఓ కిషన్‌రావు, ధర్మకర్తలు వెంకటస్వామి, రమణ, సురేష్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం, జె.రవి, వెంకన్న, ఆకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు రథాల ఊరేగింపు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవన్నపేట నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు ఏనుగు ప్రతిమల రథాల ఊరేగింపు సాగింది. ఊరేగింపును భక్తులు ఆసక్తిగా తిలకించారు. దేవన్నపేకు చెందిన సూరం వంశానికి చెందిన వారు ప్రతిఏటా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.


ట్రాక్టర్‌పై ఏనుగు రథం

విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయంపై హర్షం

న్యూశాయంపేట: ఢిల్లీ జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయంపై ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రీ హర్షం వ్యక్తం చేశారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని ఓడించి వామపక్ష కూటమి సత్తా చాటిందని వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని, బీజేపీకి భంగపాటు తప్పదని తెలిపారు.

బన్న అయిలయ్యకు సన్మానం


అయిలయ్య దంపతులను సన్మానిస్తున్న దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు

విద్యారణ్యపురి: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్యను హనుమకొండలోని విజయపాల్ కాలనీలో దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు సోమవారం సన్మానించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో అయిలయ్య దంపతులను సత్కరించారు. విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి సున్న నరసమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కడుదల సోమన్న, కార్యదర్శులు స్వరూప, మల్లికార్జున్, చారి, దామోదర్, నాట్య పాల్గొన్నారు.

అరూరికి చార్టెడ్ అకౌంటెంట్ల మద్దతు



హన్మకొండ: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను చార్టెడ్ అకౌంటెంట్ బృందం కలిసింది. కాజీపేట ప్రశాంత్‌నగర్‌లోని స్వగృహంలో రమేష్‌ను చార్టెడ్ అకౌంటెంట్లు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి మద్దతు తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్లు కొయ్యడ రాజు, భగవాన్, సుజిల్, వినీల్, వంశీ, రామకృష్ణ, దరహాస్, శ్రీపాల్ పాల్గొన్నారు.